## అనారోగ్యంతో సీహెచ్‌వో మృతి

డోర్నకల్, అక్టోబర్ 7: అనారోగ్యంతో సీహెచ్‌వో ఇందిరా మృతి చెందిన ఘటన డోర్నకల్‌లో శనివారం జరిగింది. డోర్నకల్ పీహెచ్‌సీలో డిప్యూటేషన్‌పై సీహెచ్‌వో విధులు నిర్వర్తిస్తున్న మాడేపాటి ఇందిరాకు షుగర్ లెవల్ పడిపోవడంతో కుటుంబ సభ్యులు 108 వాహనంలో పీహెచ్‌సీకి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఇందిరా మృతితో వైద్య సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.



ఇందిరా (ఫైల్)

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సైనసైటీస్ సతాయిస్తుందా..



★నిరంతరం ముక్కు కారడం, తలనొప్పి, తుమ్ములు రావడం, స్వాసాడక పోవడం ఉంటే సంప్ర: డా.పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, హన్మకొండ బస్టాండ్ దగ్గర, బాలసముద్రం రోడ్, ఫైర్‌స్టేషన్ ఎదురుగా, HNK. సెల్: 9959638214.
NTW-315035

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

RENT

★వరంగల్ బీటుబజార్ అయ్యగారి దొడ్డి ఎదురు గల్లీలో గ్రౌండ్ ఫ్లోర్‌లో 2,000 Sft. గలది. కిరాయికి ఇవ్వబడును. ఆఫీసులకు, షాపులకు, గోదాములకు అనువైనది. సంప్ర: 9700386212.
NTW-321567

PLOT FOR SALE



★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999.
NT-318030

★మేడ్చల్ కల్లకల్, కండ్లకోయ IT పార్క్ దగ్గర 28 ఎ. HMDA/ RERA అప్రూవ్డ్, గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో 183– 300 చ||గ||ల ప్లాట్స్, గ|| 19,999/– బ్యాంక్ లోన్. ఫోన్: 7799881102 / 03.
NT-1932

HOUSE FOR SALE

★Near Water Tank, Nakkalagutta (Prime Location), Hanamkonda. 427 Sq.Yards House for Sale, Cont: 7731060830, 7036843690.
NTW-00

WANTED

jobs Apply Now!

★Wanted Pharmacy Manager, HR Manager, Maintenance (MEP) Manager, Front Office Executive, Financial Counsellor for reputed Warangal Hospital. Cont: 7337313271, 9949499959.
NTW-00

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

★RRR కు దగ్గరలో DTCP Approved Layout @ 4999/-. Company లో పనిచేయుటకు Marketing Directors Part Time/ Full Time, Salaried Free-lancers కావలెను. Cont: 8712379382, 9391665516.
NT-318390

★Wanted ITI/Diploma Candidates (0-3 Yrs Exp.) in Volty Nxt Energy. IDA Kukatpally, Hyderabad. Ph: 9030307382, 9701404676.
NT-318339

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# స్టేషన్‌ఘన్‌పూర్‌కు కోర్టు మంజూరు

- సర్కారు ఉత్తర్వులతో హర్షం వ్యక్తం చేసిన న్యాయవాదులు
- సీఎం కేసీఆర్, మాజీ ఎంపీ వినోద్‌కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం



సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న న్యాయవాదులు

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 7 : స్టేషన్ ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో కోర్టు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో మండల ప్రజలు సీఎం కేసీఆర్, రాష్ట్ర న్యాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డికి బీఆర్‌ఎస్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి శనివారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం సాధించాక తెలంగాణ ప్రభుత్వం స్టేషన్ ఘన్‌పూర్‌ను డివిజన్‌గా మార్చిందని గుర్తు చేశారు. ఇందులో భాగంగా స్టేషన్ ఘన్‌పూర్‌కు కోర్టును మంజూరు చేయాలని గత సంవత్సరం మే నెలలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి ప్రతిపాదనలు పంపారని, దీనికి సీఎం కేసీఆర్ సానుకూలంగా స్పందించి కోర్టును మంజూరు చేశారన్నారు. ఈ నేపథ్యంలో సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్సీ కడియం శ్రీహరి కృతజ్ఞతలు తెలిపారు.

**సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం**

డివిజన్ కేంద్రానికి కోర్టును మంజూరి చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ చిత్రపటాలకు న్యాయవాదులు పాలాభిషేకం చేశారు. శనివారం స్థానిక బస్టాండు సెంటర్ వద జాతీయ రహదారి పక్కన గల అంబేడ్కర్ విగ్రహం వద్ద న్యాయవాది కనకం రమేశ్ ఆధ్వర్యంలో న్యాయవాదులు సీఎం కేసీఆర్, వినోద్ కుమార్‌లకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ డివిజన్ కేంద్రంలో కోర్టు ఏర్పాటు కు ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, బోయినపల్లి వినోధ్ కుమార్ కృషి చేశారన్నారు. డివిజన్ కేంద్రంలో కోర్టు లేకపోవడంతో బాధితులు హనుమకొండ, లేదా జనగామ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేది. దీంతో సమయం, డబ్బులు వృధా అయ్యేవని అన్నారు. డివిజన్ కేంద్రంలో కోర్టు ఏర్పాటుతో కేసులు త్వరగా పరిష్కారం అవుతాయని, సమయం కూడా కలిసి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నోముల శేఖర్, నూనే రవిందర్, అబ్బాస్ అలి, గుర్రం బాబు, గద్దె అనిల్ పాల్గొన్నారు.

## రేపు పాలకుర్తిలో 50 పడకల దవాఖానకు శంకుస్థాపన

**హాజరుకానున్న మంత్రులు కేటీఆర్, ఎర్రబెల్లి**



స్థలపరిశీలిన చేస్తున్న ఆదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

పాలకుర్తి, అక్టోబర్ 7: పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానను 30 నుంచి 50 పడకలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కృషి మేరకు చర్యలు తీసుకుంది. రూ.17 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న 50 పడకల ఆసుపత్రికి ఈ నెల 9న మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేయనున్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు శనివారం ప్రభుత్వ ఆసుపత్రిలో శంకుస్థాపన నిర్మాణ స్థల పనులను ఆదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ పరిశీలించారు. మంత్రి కేటీఆర్ పర్యటన, అభివృద్ధి పనుల ఏర్పాట్లను పరిశీలించారు. వారి వెంట ఎంపీపీ నల్ల నాగిరెడ్డి,తహసీల్దార్ టీ.వెంకటేశం.జిల్లా కో–ఆప్షన్ సభ్యుడు ఎండీ మదార్, వైద్యాధికారులు ఉన్నారు.

## ఆధారాలు లేకుండా నగదు తరలించొద్దు : ఏసీపీ



వాహనాల తనిఖీలో ఏసీపీ శ్రీనివాస్‌రావు

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 7 : ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.50 వేలకు మించి డబ్బును తీసుకెళ్లద్దని ఏసీపీ శ్రీనివాస్ రావు అన్నారు. రఘునాథపల్లి మండలం టోల్ గేట్ వద్ద, స్టేషన్ ఘన్‌పూర్ మండలం శివునిపల్లి లోని రైల్వే స్టేషన్ వద్ద శనివారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.లక్షా 20 వేలు సీజ్ చేశారు. ప్రతి రోజు జాతీయ రహదారితోపాటు గ్రామాల్లోనూ వాహన తనిఖీలు నిర్వహిస్తామని ఏసీపీ శ్రీనివాస్‌రావు తెలిపారు. రూ. 50 వేలకు మించి లభిస్తే సీజ్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐలు సట్ల రాజు, శ్రీనివాస్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్, రఘునాథపల్లి, లింగాలఘన్‌పూర్ ఎస్సైలు నాగరాజు, హరికృష్ణ, రఘుపతి, ప్రవీణ్ పాల్గొన్నారు.

**గిర్నితండలో వాహనాల తనిఖీ**

కొడకండ్ల : మండలంలోని గిర్నితండా ఎక్స్ రోడ్డు వద్ద వర్ధన్న పేట ఏసీపీ డీ రఘుచందర్, పాలకుర్తి సీఐ విశ్వేశ్వర్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రఘుచందర్ మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నామని తెలిపారు. అనుమానాస్పదంగా వాహనాలు కనిపిస్తే వెంటనే సీజ్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల ఎస్సై శ్రావణ్ కుమార్, పాలకుర్తి, దేవరుప్పుల ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వనపర్తి క్రాస్ రోడ్డు వద్ద బైక్‌ను ఢీకొన్న కారు

**ముగ్గురికి తీవ్రగాయాలు**



ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రేణుక, మిన్నమ్మ, రాజు

లింగాలఘనపురం, అక్టోబర్ 7 : జనగామ– సూర్యాపేట జాతీయ రహదారిపై వనపర్తి క్రాస్ రోడ్డు వద్ద శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. గ్రామస్థులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. మండలంలోని నేలపోగులకు చెందిన గైని రాజు, గైని రేణుక, కర్రె మిన్నమ్మ బైక్‌పై వనపర్తికి వెళ్తున్నారు. వనపర్తి క్రాస్ రోడ్డు వద్దకు రాగానే బెల్లంపల్లి నుంచి ఎర్రవరంకు వెళ్తున్న కారు వెనక నుంచి అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ సంఘటనలో బైక్‌పై ప్రయాణిస్తున్న రాజు, రేణుక, మిన్నమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు బాధితులను చికిత్స కోసం హైదరాబాద్‌లోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. రోడ్డు ప్రమాదంపై స్థానిక ఎస్సై ప్రవీణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నర్మెట సీఐ, ఎస్సై సస్పెన్షన్

- భూ తగాదాల్లో బాధితులకు వ్యతిరేకంగా విధులు
- అక్రమార్కులకు వత్తాసు.. కొరఢా ఝులిపించిన సీపీ ఏవీ రంగనాథ్
- సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ

నర్మెట, అక్టోబర్ 7 : భూ తగాదాల్లో తలదూర్చి బాధితులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ అక్రమార్కులకు వత్తాసు పలికిన నర్మెట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పాటి నాగబాబు, ఎస్సై గైకాడి అనిల్ కుమార్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ సస్పెండ్ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని అమ్మాపురం గ్రామంలో ముప్పై సంవత్సరాలుగా బాధితుల స్వాధీనంలో ఉన్న భూమిని కేవలం ధరణి పోర్టల్‌లో చూపిస్తున్నదనే సాకుతో భూమిని కబ్జాదారులకు అప్పగించేందుకు సహకరించారని వీరిపై ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై సీపీ రంగనాథ్‌కు ఫిర్యాదు అందడంతో డీసీపీ, ఏసీపీ స్థాయి అధికారులతో క్షేత్రస్థాయిలో విచారణ జరిపించారు. ఆరోపణలు నిజమని తేలడంతో ఎస్సై, సీఐని సస్పెండ్ చేశారు.



మద్యం షాపును పరిశీలిస్తున్న అంజన్‌రావు

## జనగామలో వైన్స్‌షాపుల తనిఖీ

జనగామ చౌరస్తా, అక్టోబర్ 7 : వచ్చే శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని వైన్స్ షాపులతో పాటు పెంబర్తి మద్యం దుకాణాల్లో శనివారం ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్‌శాఖ వరంగల్ డిప్యూటీ కమిషనర్ అంజన్‌రావు, జనగామ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సూపరింటెండెంట్ కృష్ణప్రియతో కలిసి తనిఖీలు నిర్వహించారు. వైన్స్ షాపుల్లోని మద్యం నిల్వలతో పాటు స్టాక్ రిజిస్టర్లను డిప్యూటీ కమిషనర్ అంజన్‌రావు పరిశీలించారు. అనంతరం నల్లబెల్లం, పటిక, అక్రమ మద్యం రవాణాపై వాహనాల తనిఖీ చేపట్టారు. అంజన్‌రావు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల సందర్భంగా అక్రమ మద్యం రవాణా జరుగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ తనిఖీల్లో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్ ప్రవీణ్, జనగామ సీఐ బీ ప్రభావతి, ఎస్సైలు జనార్ధన్, బీ మధు పాల్గొన్నారు.